# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 18, డిసెంబరు, 2014

హైదరాబాద్-ఢిల్లీ నగరాల మధ్య నడిచే ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌ను తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌గా మార్చాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కేంద్ర రైల్వే శాఖను కోరారు. హైదరాబాద్ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు ఎపి ఎక్స్‌ప్రెస్ అనే పేరు పెట్టారని, తెలంగాణ రాష్ట్రానికి ఆ పేరు అసమంజసంగా ఉంటుందని సిఎం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం హైదరాబాద్-సిర్పూర్ కాగజ్ నగర్‌ల మధ్య నడిచే తెలంగాణ ఎక్స్‌ప్రెస్ పేరును కొమురం భీమ్ ఎక్స్‌ప్రెస్‌గా మార్చాలని సిఎం కోరారు. ఈ రెండు మార్పులు కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున లేఖ రాయనున్నారు.

--------------------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం